క్లుప్తంగా

టి.గోకులపాడులో 'జగనన్నే మా భవిష్యత్తు'

కృష్ణగిరి: 'జగనన్నే మా నమ్మకం'.. 'జగనన్నే మా భవిష్యత్తు' అనే నినాదం ప్రజల గుండెల్లో నుంచి పుట్టిందని సచివాలయ కన్వీనర్లు నీలకంఠి తిమ్మ రాజు, ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని టి.గోకులపాడు గ్రామంలో గురువారం వారు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు అందినా సంక్షేమ పథకాలను ఆరా తీసి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను ఇంటింటికీ అతికించారు. ప్రజలు స్వచ్ఛందంగా మిస్డ్‌కాల్ ఇచ్చి సీఎం వైఎస్ జగనకు మద్దతుగా నిలిచారు. కార్యక్రమంలో గృహసారథులు అల్లీసాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట

ఆలూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు పెద్దపీట వేశారని హిందుపురం ఎంపీ గోరంట్లమాదవ తెలిపారు. హొలహర్విమండలం నిట్రవట్టి గ్రామంలో సమీప బంధువుల ప్రైవేట్ కార్యక్రమానికి గురువారం ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజకీయాభివృద్ధికి సీఎం చేయూతనిస్తున్నారన్నారు. టీడీపీ నేతలు ఎన్ని కుట్రలు పన్నినా ప్రయోజనం లేదని, ప్రజలు వైఎస్సార్‌సీపీ వేంటే ఉన్నారన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మద్దికెర: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అర్హత ఉంటే చాలని, సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని సర్పంచ్ బురుజుల విజయుడు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలు గురించి తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాలన తీరుపై లబ్ధిదారులతో ప్రభుత్వానికి మిస్డ్ కాల్ ఇప్పించారు. పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సీఎం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని సర్పంచ్ తెలిపారు.

దళితులకు టీడీపీలో ప్రాధాన్యత లేదు

ఆలూరు:దళితులకు టీడీపీ ప్రభుత్వం హయంలో పెద్దగా రాజకీయ ప్రాధాన్యత అంతగా కనిపంచలేదని ఆలూరు మండల పరిషత్ అధ్యక్షురాలు రంగమ్మ అన్నారు.సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎంతో మంది పేద ప్రజలకు పథకాలను మంజూరు చేయడంతో సుఖంగా ఉన్నారన్నారు.గురువారం ఆమె సాక్షితో మాట్లాడారు. కూలేందుకు సిద్ధంగా ఉ న్న ప్రభుత్వ బడులన్నీ మన బడి నాడు–నేడు నిధులను మంజూరు చేసి అందంగా తయారు చేయించడం జరిగిందన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు వలంటీర్లు అన్ని రకాలుగా సేవలు అందజేస్తున్నారని తెలిపారు.

బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాన్ని జయప్రదం చేయండి

పత్తికొండ రూరల్: విశ్వబ్రాహ్మణుల ఆరాధ్యదైవం బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవా న్ని జయప్రదం చేయాలని ఆ సంఘం తాలుకా అధ్యక్షుడు శంకరయ్యాచారి, కార్యదర్శి పరమేష్ ఆచారి పిలుపునిచ్చారు. గురువారం పాతపేటలోని బ్రహ్మయ్యస్వామి దేవాలయంలో అర్చకుడు బ్రహ్మయ్యాచారి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంఘం నాయకులు స్వామివారి ఆరాధన కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 30న బ్రహ్మంగారి ఆరాధన సందర్భంగా ఉదయం 6గంటలకు సుప్రభాత సేవ, విశేష పూజలు, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, రాత్రి భజన ఉంటుందన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కాలయ్యాచారి, లక్ష్మీనారాయణ, రామాంజినేయులు ఆచారి, తుప్పటినాగన్న, తదితరులు పాల్గొన్నారు.

భూ రీసర్వే పకడ్బందీగా చేపట్టాలి



సర్వేయర్లకు కిట్లను అందజేస్తున్న తహసీల్దార్

నందవరం: జగన్న భూ హక్కు- భూ రక్ష పథకంలో భాగంగా భూ రీసర్వే పకడ్బందీగా చేపట్టాలని గ్రామ సర్వేయర్లకు తహసీల్దార్ నిత్యానందరాజు సూచించారు. గురువారం మండల పరిధిలోని ఇబ్రహీంపురంలో సమగ్ర భూ సర్వేను తహసీల్దార్ పరిశీలించారు. అనంతరం 17 మంది సర్వేయర్లకు మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచితంగా భూ సర్వే చేయిస్తుందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమగ్ర భూ రీసర్వే ద్వారా భూ వివాదాలకు తావుండదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ అక్బర్‌బాషా, సర్వేయర్లు పాల్గొన్నారు.

వరిగడ్డి ట్రాక్టర్ దగ్ధం

తుగ్గలి:మండల పరిధిలోని ఎద్దులదొడ్డి వద్ద గురువారం విద్యుత్తు తీగలు తగిలి మంటలు వ్యాపించడంతో ట్రాక్టర్‌లోని వరిగడ్డి మొత్తం దగ్ధమైంది.పెండేకల్లు రైతు సురేంద్ర హొళగుంద నుంచి వరిగడ్డి కొనుగోలు చేసి ట్రాక్టర్‌లో తీసుకెళ్తున్నాడు. మార్గమధ్యలో ఎద్దులదొడ్డి దాటిన తర్వాత విద్యుత్తు తీగలు తగిలి మంటలు వ్యాపించాయి. ట్రాక్టర్‌ను నలిపి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు.పత్తికొండ ఫైర్ స్టేషన్ అధికారి దినకర్‌బాబు తన సిబ్బంది వెంకటేశ్వర్లు, సూర్యప్రకాష్, చంద్రమోహన్‌తో వెళ్లి మంటలను ఆర్పేశారు. రూ.70వేల దాకా నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయాడు.

సమృద్ధిగా సంక్షేమం.. అంచెలంచెలుగా అభివృద్ధి!

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలన తీరు

- టీడీపీ పాలనలో అన్నీ అరకొరే...
- మాయ మాటలతో మభ్యపెట్టిన చంద్రబాబు
- నేటి నుంచి లోకేస్ యువగళం యాత్ర
- గతంలో తండ్రి ఇచ్చిన హామీలపై తనయుడు సమాధానమిస్తారా... దాటవేస్తారా?
- చర్చించుకుంటున్న నియోజకవర్గ ప్రజలు



గ్రామగ్రామాన ఇలాంటి అభివృద్ధి జాడలే..



రూ.12.60కోట్లతో జరుగుతున్న పెద్దాసుపత్రి ఆధునీకరణ పనులు

ఎమ్మిగనూరు: రుణమాఫీ పేరుతో రైతన్నను నిలువునా ముంచి..డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తాంటూ అక్కా–చెల్లెమ్మలకు పసుపు–కుంకుమతో టోకరా పెట్టి..ఇంటికో ఉద్యోగం..నిరుద్యోగులందరికీ భృతి అంటూ హామీలతో గద్దెనెక్కి ఐదేళ్లు అమరావతి జపం చేస్తూ రియల్ దందా నడిపిన చంద్రబాబు పాలననూ జనం అప్పుడే మరిచిపోలేదు ప్రజలు. ఎమ్మిగనూరులో పర్యటించి శిలాఫలకాలపై పేరు చెక్కించుకున్న మీ పునాదిరాళ్లకూడా నేటికీ వెక్కిరిస్తూనే ఉన్నాయి..చంద్రబాబు జిమ్మిక్కులపాలనకూ దర్పణం పడుతూనే ఉన్నాయి. పట్టిసీమతో రాయలసీమకు నీళ్లంటూ మీరు చేసిన ప్రచార యావను.. నీరు–చెట్టూ పేరుతో మీరు–మీ వంది మాగాదులు దోచుకొన్న అవినీతి దందాను ఇంకా నెమరేసుకొంటూనే ఉన్నారు ఎమ్మిగనూరు నియోజకర్గ ప్రజలు. ఈ నెల 27 నుంచి మూడురోజుల లోకేష్ పాదయాత్ర సందర్భంగా చంద్రబాబుపాలకు..ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రజారంజక పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని బేరీజు వేసుకొంటున్నారు జనం. అందులో మచ్చుకు కొన్ని సంఘటనలు పరిశీలిస్తే..

చంద్రబాబు ఐదేళ్ల పాలనలో..

- తెలంగాణ ప్రభుత్వంతో ఘర్షణ వైఖరితో భూసేకరణ చేపట్టకుండా..బిల్లులు చెల్లించకుండా నాగలదిన్నె బ్రిడ్జి నిర్మానాన్ని నిర్లక్ష్యం చేసిన బాబు తీరు అందరికీ తెలిసిందే.
- సర్వే పేరుతో కాలయాపన చేసి ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణానికి సంబంధించి జీవోతో మమా అనిపించి ఊరూరా ప్రచార్భాటం చేసింది టీడీపీ పాలనలోనే..
- చేనేతలకు టెక్స్‌టైల్ పార్కు అంటూ రెండు పర్యాయాలు పునాదిరాళ్లతో మభ్య పెట్టింది చంద్రబాబు పాలనలోనే లోకేష్‌బాబు
- రుణమాఫీ పేరుతో రైతులను మోసగించి అప్పుల పాలుచేసింది..డ్వాక్రా రుణాలు మాఫీ అంటూ గద్దెనెక్కి చివరకు పసుపు–కుంకుమను అక్కా చెల్లెమ్మల మొఖాన కొట్టిన గారడీలు..పెట్టిన టోకరా ఇంకా జనం మరచిపోలేదూ ప్రజలు
- వైఎస్ఆర్ హయాంలో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీనీ కూడా పూర్తిచేయలేని దయనీయ స్థితి మీపాలనలో చూశారు జనం.
- పేదలకు ఐదేళ్లలో ఒక్క ఇంటి స్థలమైనా ఇచ్చిందిలేదూ..టిడ్కో ఇళ్లు పూర్తి చేసిందీ లేదూ బాబూ
- నందవరంలో మీరు శంకుస్థాపన చేసిన మార్కెట్ నిర్మాణం మొండిగోడలుగా మీకే దర్శనమిస్తుంది లోకేష్‌బాబు
- గోనెగండ్లకు సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నిర్మిస్తామని కున్నూరులో మీరిచ్చిన హామీ ఏమైందో మీ నేతలను అడగండీ సారూ..
- గాజులదిన్నె ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా మారుస్తామన్న మీ హామీలు గాల్లో కలిపేశారా బాబూ..
- నీరు–చెట్టూ పేరుతో రూ.8కోట్లకుపైగా నిధులను మీ నేతల జేబుల్లోకి మళ్లించటమూ..మరుగుదోడ్ల నిర్మాణం పేరుతో మోబైలైజేషన్ అడ్వాన్స్‌ల పేరుతో కోట్లు కొల్లగొట్టిన మీ పార్టీ నేతల అవినీతి కంపు జనం మరవలేదూ బాబూ..
- చంద్రకాంతి పేరుతో మీ డొల్ల కంపెనీని నుంచి ఎల్‌ఈడీ బల్బుల కుంభకోణం..స్త్రీనిధిలో తమ్ముళ్ల చేతివాటం అంత త్వరగా మరిచే సంఘటనలు కాదుబాబూ..



నాలుగేళ్ల సీఎం వైఎస్ జనరంజక పాలనలో జరిగిన మేలు చూద్దాం..

- గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా అటు నిరుద్యోగులకు స్థానికంగానే ఉద్యోగాలు సృష్టించి ప్రజలకు మెరుగైన సేవలందించే కార్యక్రమాలు జరిగాయి
- రైతుభరోసా కేంద్రాల నిర్మాణంతో ప్రతిరైతుకు గ్రామస్థాయిలో సబ్సిడీ విత్తనాలు మొదలు ఎరువులు, సస్యరక్షణ సలహాలు, పంట దిగుబడుల కొనుగోళ్లు చేపట్టిన ప్రభుత్వమిది.
- పంటబీమా ప్రీమియంను ప్రభుత్వమే చెల్లించి ఎమ్మిగనూరు నియోజక వర్గంలో 13,963మంది రైతులు రూ.32.30కోట్లు బీమా పొందేలా చేసింది జగనన్న ప్రభుత్వమే.
- చేనేతలకు ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టి నేతన్న నేస్తం ద్వారా ఎమ్మిగనూరు నియోజక వర్గంలోనే నేతన్నలకు రూ.8.77కోట్లు సాయం అందించింది.
- 7382మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లు నిర్మించే బాధ్యతను ప్రభుత్వమే చేపట్టింది. రూ.39.13కోట్లు ఇళ్లనిర్మాణాల బిల్లులు చెల్లించింది. చంద్రబాబు హయాంలో మొండిగోడలకే పరిమితమైన టిడ్కో ఇళ్లనిర్మాణం పూర్తిచేసి 1711మందికి హక్కు పత్రాలు అందజేసింది ఈ ప్రభుత్వమే.
- మధ్యతరగతి వర్గాల కోసం 110.10 ఎకరాల్లో లేఅవుట్ కాలనీ నిర్మించి తక్కువ ధరకే 1380 ప్లాట్లు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తోంది.
- రూ.12.60కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునీకరించి 100పడకలకు అప్‌గ్రేడ్ చేయడంతో వైద్యుల పోస్టులు పెంచి సేవలు విస్తృతమయ్యేలా చేస్తోంది.
- పట్టణంలో నాలుగు అర్బన్ హెల్త్ సెంటర్లను రూ.2.4కోట్లతో కొత్త భవనాలను నిర్మించింది.
- మున్సిపాలిటీ పరిధిలో నాలుగేళ్లలో రూ.13,87కోట్లతో డ్రైన్లు, రోడ్లు నిర్మించింది.
- పట్టణ ప్రజలకు శాశ్వత తాగునీటి కోసం గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి నీటి సరఫరా కోసం ఏఐఐబీ పథకం ద్వారా రూ.144కోట్లతో చేపడుతున్న నిర్మాణ పనులు జరుగుతున్నాయి కూడా.



దశాబ్దాల కల తీరింది.. మిలటరీకాలనికీ రోడ్డు పడింది

- చంద్రబాబు హయంలో నిలిచిపోయిన నాగలదిన్నె బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేలా చేసింది. రూ.6కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లించటం,తెలంగాణవైపు భూసేకరణ సమస్యను పరిష్కరించటంతో బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యింది.
- నియోజకవర్గానికొక స్కిల్‌హబ్ ఏర్పాటు చేసి యువత నైపుణ్యతను మెరుగుపర్చి స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందిస్తోంది.
- రూ.43ఏకోట్లతో తుంగభద్ర దిగువ కాలువ ఆధునీకరణ చేపట్టింది. గత యేడాది రూ.230కోట్ల పనులు జరిగాయి.ఈ యేడాది మిగతా పనులు ప్రారంభమయ్యాయి.
- రూ.57,37కోట్లతో గాజులదిన్నె ప్రాజెక్టు బండ్(ఆనకట్ట)ను మీటరు ఎత్తు పెంచి ప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం పెంచేపనులు పూర్తయ్యాయి. అదేవిధంగా హంద్రీ–నీవా నుంచి 3 టీఎంసీలు నీళ్లను గాజులదిన్నె ప్రాజెక్టుకు మళ్లించే పనులు జరిగాయి.
- నాడూ–నేడూ ద్వారా 206కోట్లతో 176 పాఠశాలల ఆధునీకరణ చేపట్టారు. 62 సచివాలయాలు, 54 రైతు భరోసా కేంద్రాలు, 50 హెల్త్ క్లినిక్‌లు, 25 పాలశీతలీకరణ కేంద్రాల నిర్మాణాలు జరుగుతున్నాయి.
- నియోజక వర్గంలో రూ.25కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణం,రూ.42కోట్లతో సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

పగిలిన కొండరాయిని తొలగించండి



కొండరాయి తొలగింపుపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

- జిల్లా కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

ఎమ్మిగనూరుటౌన్: మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎస్సీ కాలనీలో ఇటీవల ఎండవేడిమికి పగిలి చీలికనిచ్చిన కొండ రాయిని సత్వరం తొలగిస్తే కాలనీ వాసుల భయాందోళనల నుండి ఉపశమనం కలుగుతుందని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి జిల్లా కలెక్టర్ సృజనను కోరారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్‌ను ఆమె చాబర్‌లో ఎమ్మెల్యే కలిసి పగిలిన కొండ రాయి తొలగింపుపై చర్చించారు. కొండ పగిలినందున ఎప్పుడు ఏమి జరుగుతొందోనని సమీప ప్రాంత వాసులు ఆందోళన చెందుతున్నారని కలెక్టర్‌కు ఎమ్మెల్యే వివరించారు. స్పందించిన కలెక్టర్ కొండను పరిశీలించి చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే ఈసందర్భంగా తెలిపారు. ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మున్వార్, గోనెగండ్ల సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు బాస్కర్‌రెడ్డి, కాలనీ వాసులు మునెప్ప, బజారి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ కార్యాలయం ఏర్పాటుకు కసరత్తు

- టీబీపీ గెస్ట్ హౌస్‌ను పరిశీలించిన పోలీసులు
- ఎమ్మిగనూరు పరిధిలో 3 సర్కిల్స్, 9 తొమ్మిది పోలీస్‌స్టేషన్లు
- మే 1 లేదా 2న డీఎస్పీ బాధ్యతలు



టీబీపీ గెస్ట్ హౌస్‌ను పరిశీలిస్తున్న టౌన్ సీఐ మదుసుధన్‌రావు, ఎస్ఐ మస్తాన్‌వలిలు

ఎమ్మిగనూరురూరల్: సబ్ డివిజన్లు ఏర్పాటుతో ఎమ్మిగనూరుకు డీఎస్పీ పోస్టును ప్రభుత్వం కేటాయించింది. ఎమ్మిగనూరు డీఎస్పీగా సీతారామయ్యను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పట్టణంలో డీఎస్పీ కార్యాలయం ఏర్పాటుకు కసరత్తు మొదలైంది. పట్టణంలోని టీబీటీ అతిథి గృహాన్ని టౌన్ సీఐ మదుసుధన్‌రావు, టౌన్ ఎస్ఐ మస్తాన్‌వలి గురువారం పరిశీలించారు. టీబీపీ అధికారులతో చర్చి అతిథి గృహాన్ని స్వాధీనం చేసుకొని మరమ్మతులకు శ్రీకారం చుట్టాలని భావిస్తున్నారు. ఇప్పటి వరకు ఆదోని డీఎస్పీ ఉండేవారు. అయితే ప్రస్తుతం ఆదోనికి ఏఎస్పీని నియమించింది ప్రభుత్వం. అలాగే కొత్తగా నియమించిన డీఎస్పీ సీతరామయ్య మే నెల 1, లేదా 2 వ తేదీలో ఎమ్మిగనూరు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. ఈ డివిజన్ కింద ఎమ్మిగనూరు, మంత్రాలయం, కోసిగి పోలీస్ స్టేషన్ సర్కిల్స్ వస్తున్నాయి. మూడు సర్కిల్స్‌లోని ఎమ్మినూరు టౌన్, రూరల్, ట్రాఫిక్, నందవరం, గోనెగండ్ల, మంత్రాలయం, మాధవరం, కోసిగి, పెద్దకడుబూరు పోలీస్ స్టేషన్లు రానున్నాయి. నూతనంగా డీఎస్పీ కార్యాయలం నిర్మాణం జరిగే వరకు టీబీపీ అతిథి గృహాన్ని డీఎస్పీ కార్యాలయంగా ఏర్పాటు చేస్తున్నట్లు టౌన్ సీఐ మదుసుధన్‌రావు తెలిపారు. మే నెలలో కొత్త డీఎస్పీ రానున్నట్లు చెప్పారు.

ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు



అయేషా, బైపీసీ (933)



స్రవంతిబాయ్, బైపీసీ (924)

నందవరం : ఇంటర్మీడియట్ ఫలితాల్లో బాలికలు ఉత్తమ ఫలితాలు సాధించారు. మండల పరిధిలోని నాగలదిన్నె ప్రభుత్వ జూనియర్ కళాశాల రెండో సంవత్సరంలో అయేషా 933 మార్కులతో టాపర్‌గా నిలవగా, రెండవ టాపర్‌గా 924 మార్కులతో స్రవంతి భాయ్, మూడవ స్థానంలో ఇంద్రజ 864 మార్కులతో సత్తాచాటారు. ఏపీ మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరంలో 61 మందికి గాను 28 మంది(46 శాతం) ఉత్తీర్ణత సాధిచారు. ద్వితీయ సంవత్సరంలో 63 మందికి గాను 36 మంది (57 శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి

చిప్పగిరి: నవరత్నాలు పేదలందరికి ఇళ్లులో భాగంగా చేపట్టిన గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులును మండల స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాల్ అదేశించారు. గురువారం మండలంలోని బెల్దోణ, కుందన గుర్తి తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. సచివాలయాలు, పాఠశాల లు, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఆయా గ్రామాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది విదుల లో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు లక్ష్మినారాయణ, ఎంపీడీఓ సుధాఖర్ రాజు, ఈఓపీఆర్డీ సంజన్న, ఎంఇఓ మస్తాన్ రావు, హౌసింగ్ ఏఇ భవ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే ప్రగతి సాధ్యం

- గడప గడపలో సంక్షేమ కాంతులు
- పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్‌కుమార్‌రెడ్డి

కృష్ణగిరి: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలతో గడప గడపలో సంక్షేమ కాంతులు విరజిమ్ముతున్నాయని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. మండల పరిధిలోని కంబాలపాడు గ్రామ సచివాలయ పరిధిలోని పెనుమాడ, గుడెంపాడు గ్రామాల్లో గురువారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్ కుమార్‌రెడ్డి, ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కేఈ సుభాషిణితో కలిసి ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. పెనుమాడలోని అభయహస్త అంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయా గ్రామాల్లో అధికారులు, నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించడంతోపాటు ప్రజలతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందేలా సీఎం జగనన్న పాలనా కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. మేనిఫెస్టోలో చెప్పిన హామీలు వంద శాతం నెరవేర్చిన జగనన్నకే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఉంటుందన్నారు. అర్హత ఉండి పథకాలు అందకపోతే తమ దృష్టికి తీసుకరావాలని కోరారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగనన్నకే దక్కిందని, అవినీతి, అక్రమాలకు తావులేకుండా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపారన్నారు. వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, రైతు భరోసా, జగనన్న విద్యా దీవేన, సున్నా వడ్డీ, ముఖ్యంగా వైఎస్సార్ ఉచిత పంటల బీమా కింద పరిహారం వంటి పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి ఈ నాలుగేళ్లలో రూ.లక్ష నుంచి రూ.2 లక్షలకుపైగా లబ్ధి చేకూరిందని వివరించారు. గత టీడీపీ పాలన, ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలన తేడాలను గుర్తించాలన్నారు. అదేవిధంగా గతంలో టీడీపీ నాయకులు వ్యవహరించిన శైలి... ప్రస్తుతం మీ ముందుకు వచ్చి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్న తమ తీరు వ్యవత్యాసాన్ని గుర్తించాలని ప్రజలను కోరారు. సంక్షేమ పథకాలు ఇలా కొనసాగించేందుకు మరో మారు వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పత్తికొండ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మాధవరావు, మండల, యూత్ కన్వీనర్లు ఆర్‌బీ వెంకటరాముడు, లక్ష్మికాంతరెడ్డి, వెల్దుర్తి మండల కన్వీనర్ రవిరెడ్డి, శిగరమాను కృష్ణమూర్తి, మహేశ్వరరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, బార ఈశ్వరయ్య, రాజేంద్రరెడ్డి, మాదులు, మిద్దె నాగరాజు, జయరామిరెడ్డి, కృష్ణారెడ్డి, తలారి కృష్ణయ్య, ఎంపీడీఓ మోహన్‌కుమార్, తహసీల్దార్ పురుషోత్తం, ఏఓ వెంకటేశ్వర్లు, పీఆర్ ఏఈ అబ్దుల్‌వహీద్, ఏపీఓ అబ్దుల్‌షుకూర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

కృష్ణగిరి: మండలంలోని కంబాలపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని బాపనదొడ్డి గ్రామంలో శుక్రవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి గురువారం తెలిపారు. కార్యక్రమానికి పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరువుతారని, మండలస్థాయి అధికారులతోపాటు సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, పార్టీ శ్రేణులు పాల్గొనాలని ఆయన కోరారు.

సివిల్ సప్లై గొడన్ తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



ఎమ్మిగనూరు: మండల పరిధిలోని ముగతి గ్రామంలోని సీవిల్‌సప్‌లై గొడన్‌ను గురువారం ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ తనిఖీ చేశారు. గోడన్‌లో స్టాక్‌ను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లకు స్టాక్‌ను సక్రమంగా పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. బియ్యం, బేడలు, చక్కెర తదితర వస్తువులను డీలర్లకు సరఫరా చేయాలని సూచించారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఆయన వెంట తహసీల్దార్ జయన్న, ఎన్నికల ఉప తహసీల్దార్ గురురాజరావు, మండల సర్వేయర్ అశోక్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

భగీరథ మహర్షి జయంతి

పత్తికొండ రూరల్: స్థానిక పాతపేటలోని పెద్దమ్మవ్వ దేవాలయ ప్రాంగణంలో గురువారం సగర సంఘం ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం నాయకులు గోపాల్, నరసింహమూర్తి భగీరథుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సగర సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత చేనేతలను ఆదుకుంటాం



చేనేత కార్మికులకు నగదు అందజేస్తున్న ఎర్రకోట జగన్

ఎమ్మిగనూరుటౌన్: భారీ వర్షాలతో నష్టపోయిన పట్టణంలోని చేనేత కార్మికులను తమవంతుగా ఆదుకుంటామని వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 2వ వార్డులో వర్షాలతో ఇళ్లు కూలిపోయి నష్టపోయిన చేనేతలు మాచర్ల జ్యోతి, బండా పార్వతిలను గురువారం ఆయన పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని వారికి ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కెఎస్ రఘు, ఆ వార్డు కౌన్సిలర్ అంపమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్‌అహమ్మద్, జిల్లా వక్ఫ్‌బోర్డు ఉపాధ్యక్షుడు రియాజ్‌అహమ్మద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన పనులు

ఎమ్మిగనూరుటౌన్: భారీ వర్షానికి పట్టణంలోని పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు, రోడ్లపై పొంగిపొర్లడంతో అడ్డుపడిన చెత్త, చెదారం మూలంగా నీరు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మున్సిపల్ అధికారులు ఇటాచి, జేసీబీలతో యుద్ధప్రతిపాదికన పనులు చేపట్టారు. స్థానిక అయ్యప్ప స్వామి గుడి వెనుక, ధోబీఘాట్ తదితర ప్రాంతాల్లో వంకల్లో జరుగుతున్న పనులను మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి, చైర్మన్ డాక్టర్ కెఎస్ రఘు పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ మనోహర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

వెల్దుర్తి: మండల పరిధిలోని సర్పరాజాపురం గ్రామ సమీపంలో రహదారిపై గురువారం అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు తమ బృందం దాడులు నిర్వహించగా తమ వాహనాన్ని చూసి పారిపోయేందుకు యత్నించారు. ముగ్గురిని వెంబడించి పట్టుకుని, అట్టపెట్టెలను పరిశీలించగా 17 బాక్కులలో కర్ణాటక మద్యం (90ఎమ్ఎల్ టెట్రా ప్యాకెట్లు) గుర్తించామన్నారు. కోడుమూరు మండలం చిల్లబండకు చెందిన ద్దిలేటి, రామగిడ్డయ్య, గిడ్డయ్యను అరెస్ట్ చేసి అక్రమ మద్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. విచారణ కొనసాగుతోందన్నారు.